## కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**మెదక్ మున్సిపాలిటీ, జూన్3 ప్రభాతవార్త:** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌కు వివిధ విద్యారంగ సమస్యలకు సంబంధించిన వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీకి గురి చేస్తున్నారని, తక్షణమే ఇలాంటి చర్యలు చేపడుతున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## దశాబ్ది ఉత్సవాల్లో జగద్గురువులకు సన్మానం



ప్రగతి భవన్‌లో జగద్గురువులను సన్మానిస్తున్న కేసీఆర్ దృశ్యం

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వీరశైవ జగద్గురువు లను ఘనంగా సన్మానించారు. కాశీ, శ్రీశైలం, ఉజ్జాయినీ పీఠాధిపతులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తన సతీసమేతంగా జగద్గురువులకు పాద పూజ చేసి ఆశీర్వచనాలు పొందారు. ఇదిలా ఉండగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన శివాచార్యులను సన్మానించారు. కార్యక్రమంలో సదాశివపేట మండల తండగపల్లి జగమయ్య గుట్ట పీఠాధిపతి 108 శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి, ఝరాసంగం మండలం బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవ దూత గిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వర స్వామిలను సిఎం కేసిఆర్ సన్మానించారు.



వరి ధాన్యానికి నిప్పుపెట్టి రాజీవ్ రహదారిపై ఆందోళన చేస్తున్న రైతులు

## రాజీవ్ రహదారిపై రైతుల బైటాయింపు

**బెజ్జంకి, జూన్ 3, ప్రభాతవార్త :** కోతల పేరుతో రైస్ మిల్లర్లు అందినకాడికి దోచుకుంటున్నారని మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామ శివారులో గల రాజీవ్ రహదారిపై ధాన్యానికి నిప్పుపెట్టి బైటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో జాప్యం వలన అలస్యంమవడంతో ఇదే అదునుగా రైస్ మిల్లర్లు కోతలు విధిస్తూ రైతుల పొట్టకొడుతున్నారని 43 కిలోలలకు పైగా తూకం వేస్తేనే ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటామని లేదంటే 15 నుంచి 20 బస్తాల వరకు కోతలు విధిస్తామని అందుకు ఒప్పుకుంటేనే రైతుల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని లేదంటే రవాణా నిలిపివేయాలని అంక్షలు విధిస్తున్నారని రైతులు తెలిపారు. యాసంగి కాలంలో వరి నాట్లు వేసినప్పటీ నుంచి మొగ పురుగు, మెడ విరుపు వంటి ఎన్నో అంతరాయాలను ఎదుర్కొని మిగిలిన కాస్తా పంటనైనా కాపాడుకుందామనుకుంటే అకాల వర్షంతో అపార నష్టమే మిగిలిందని రైతులు తెలిపారు. అ మిగిలిన పంటను ఇప్పుడు కోతల పేరుతో రైస్ మిల్లర్లు దోచుకుంటుంటే ప్రభు త్వ అధికారులు పట్టించుకున్న పాపానపోవడం లేదంటున్నారు. రైతులు అందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రవీణ్‌రాజు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యల పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

## రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
### -ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, జూన్3 ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటైన తరువాత ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవంలో భాగంగా పెద్దశంకరంపేట, రామోజిపల్లి, శివాయిపల్లి క్లస్టర్ల పరిధిలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో రైతులతో కలిసి ర్యాలీ న్విహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బంది కలగవద్దని, ప్రతి యేటా ఎకరాకు రూ.10 వేలు, రైతులు మరణిస్తే రైతుభీమా రూ.5 లక్షలు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల అభివృద్ధి, సబ్సిడీ కింద ట్రాక్టర్ల పంపిణీ, ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌కు ఒక వ్యవసాయ అధికారి, గ్రామగ్రామాన కోనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో రవిప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి, రైతు బంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్ గౌడ్, మాజీ ఎంపీపీ రాజు, సర్పంచులు సత్యనారాయణ, కుంట్ల రాములు, నరేష్, మంజుల, ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, తహశీల్దార్ చరణ్‌సింగ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సదాశివపేట మండలం మద్దికుంట, మునిపల్లి మండలంలోని కలాన్ గ్రామంలోని రైతు వేదికలలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో ఎడ్ల బండ్లతో భారీ ర్యాలీలను నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న రైతులు వారి అనుభవాలను తెలియజేశారు. సాంస్కృతిక సారథి కళాకారులచే రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సంక్షేమ పథకాలపై పాడిన సందేశాత్మకమైన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 9 సంవత్సరాలుగా రైతుల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు, దాని వల్ల జిల్లాలో రైతులకు కలిగిన లబ్దిని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీంతో జిల్లాలో మూడు రెట్లు సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి అత్యధికంగా పెరిగిందన్నారు. ముందస్తు సాగుపై రైతులు చర్చించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులతో సందేహాలను నివృత్తి చేసుకుంటూ లాభదాయకంగా సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల కోసం జిల్లాలో 116 రైతు వేదికలను నిర్మించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపైనే ఆధారపడ్డ రైతులకు భరోసానిస్తూ రైతుబంధు పథకం కింద సంవత్సరానికి ఎకరానికి రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయం గా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులు, మహిళ రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి సామూహిక భోజనం చేశారు. రైతులకు స్వయంగా కలెక్టర్ భోజనాలను వడ్డిం చారు. అంతకు ముందు జిల్లా మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదినం సందర్భంగా ఆయా రైతు దినోత్సవ వేడుకలలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దికుంటలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చింతా ప్రభాకర్, ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ అంజుం బేగం, ఏడిఏ, ఏఈఓ, క్లస్టర్ రైతులు పాల్గొన్నారు. మునిపల్లి మండలంలోని కలాన్ గ్రామ రైతు దినోత్సవంలో సర్పంచ్ పార్వతి అశోక్, ఎంపిటిసి రేణుక వెంకటేష్, లక్ష్మీనగేష్, సర్పంచులు, మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, రైతులు, మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజావాణి రద్దు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 3, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 5, జూన్ 12, జూన్ 19వ తేదీలలో (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు జూన్ 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో నిమగ్నమై ఉన్నందున మూడు వారాల పాటు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# తొమ్మిదేళ్లలో ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేసేందుకే దశాబ్ది ఉత్సవాలు

### రాష్ట్ర వ్యవసాయ కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్‌రావు



రైతు వేదిక వద్దకు ఎడ్ల బండిపై వస్తున్న రాష్ట్ర వ్యవసాయ కమీషనర్ రఘునందన్‌రావు, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ /శివ్వంపేట, జూన్3 ప్రభాతవార్త:** తెలంగాణకు ముందు, తెలంగాణ వచ్చిన తరువాత ఈ తొమ్మిదేండ్లలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ క్రమేపి వివిధ రంగాలలో సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాల పేరిట 20 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యవసాయ కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం. రఘునందన్‌రావు అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం శివ్వంపేట మండలం గోమారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు వ్యవసాయ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి పాల్గొన్నారు. అంతకు ముందు క్లస్టర్ పరిధిలో 7 గ్రామ పంచాయితీల నుండి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో వచ్చిన రైతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ అన్నం పట్టే రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, రైతులకు మేము తోడున్నామన్న ధీమా, ధైర్యం కల్పిస్తూ ప్రభ్వుం ఏడాదికి ఎకరాకు 10 వేల చొప్పున రైతుబంధు, ఉచిత విద్యుత్, సాగు నీరు అందించడమే గాక మద్ధతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తూ ఆదుకుంటుందన్నారు. నేడు జిల్లాలోని 76 రైతు వేదికల్లో పండుగ వాతావరణంలో సంబురాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నాడు గోమారం క్లస్టర్‌లో 1200 ఎకరాలు సాగవుతుండగా, నేడు 4,621 ఎకరాలకు పెరిగిందని, 68 మంది చనిపోయిన రైతుల కుటుంబాలకు రైతుభీమా అం దించిన కుటుంబాలు ఆర్థికగా నిలదొక్కుకునేలా చేశామన్నారు. నాడు ఎరువులకు ఎంతో గోస ఉండేదని, కానీ నేడు రైతులు నిశ్చింతగా, ధైర్యం ఉంటున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీగా ఇస్తున్న రైతుబంధు దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. జిల్లాలో కాళేశ్వరం జలాలతో సాగునీటి సౌకర్యం పెరిగిందని, నాడు 76 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతండగా, నేడు నాలుగురెట్లు పెరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతన్న నష్టపోరాదనే సంకల్పంతో ప్రభుత్వం పంట కాలాన్ని ఒక నెల ముందుకు జరిపిందని, ఈ వానాకాలం పంట జూన్ 25 నుండి ప్రారంభించాలని రైతులకు సూచించారు. అనంతరం తెలంగాణ దేశానికే అన్నపూర్ణ కరపత్రాన్ని, గోడ పత్రికలను కమీషనర్, కలెక్టర్ ఆవిష్కరించారు. ఆ తరువాత కలెక్టర్ దొంతిలో నూతన రైతు వేదికను ఎంపీపీ హరికృష్ణతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు సంయుక్తంగా గోమారం రైతు వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికి బరువయ్యే పంటను పండిస్తూ నేడు తెలంగాణ ఆదేశానికే అన్నపూర్ణగా నలిచి వ్యవసాయం దండుగ అన్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పండుగలా చేశారని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్, సాగునీటి జలాలను అందిస్తూ అక్కున చేర్చుకున్నారని, నిజంగా రైతు బాంధవుడని అన్నారు. రాష్ట్రాన్ని చూసి దేశం నేర్చుకునే పరస్థితులు ఉన్నాయని, ప్రజలు అభివృద్ధిని గమనించి నలుగురికి తెలపాలన్నారు. జిల్లా వ్యవసాయాధి కారి ఆశాకుమారి, ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీనివాస చారి, ఎంపీపీ హరికృష్ణ, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సర్పంచి లావణ్య మాధవరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, రైతుబంధు సమతి అధ్యక్షులుపాల్గొన్నారు.



కేతకి ఆలయంలో పూజలు చేస్తున్న కర్ణాటక అలవీశాఖ మంత్రి ఈశ్వర్‌ఖండ్రే దృశ్యం

## కేతకిని దర్శించుకుని కర్ణాటక మంత్రి

**ఝరాసంగం, జూన్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువుండి దక్షిణా కాశీగా భక్తులతో పూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయాన్ని శనివారం కర్నాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్‌ఖండ్రే దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకుని కర్ణాటక మంత్రిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మంత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

### ఆలయంలో ప్రత్యేక పూజలు

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో బిఆలయ అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ ఇఓ శశిధర్, కమిటి బాధ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి నాగలి బహుకరిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరువు, మే 3, ప్రభాతవార్త:** రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా నిలుస్తోందని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరువు మండల పరిధిలోని పెద్ద కంజర్ల, నందిగామ, లకడారం గ్రామాల పరిధిలోని రైతు వేధికల వద్ద నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమైక్య పాలకుల వివక్ష, నిర్లక్ష్యం మూలంగా తెలంగాణ వ్యవసాయ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనైందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చారన్నారు. ప్రధానంగా రైతుబంధు, రైతు బీమా పథకాలు అన్నదాతకు ఆత్మ బంధువుగా నిలిచాయని అన్నారు. పంట పెట్టుబడి సమయంలో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించకుండా ఎకరాకు పది వేల రూపాయల పెట్టుబడి సహాయం రైతన్నకు పెద్ద ఊరట ఇచ్చిందన్నారు. గుంట భూమి ఉన్న రైతు మరణిస్తే పెద్దకర్మ అయ్యే లోపు 5 లక్షల రూపాయల బీమా సొమ్ము అందించడం మూలంగా రైతు కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరువు ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, ఎంపిపి సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ కుమార్‌గౌడ్, డీఆర్‌డిఏ పీడీ శ్రీనివాస్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ పరమేశం, ఎంపిడిఓ బన్సీలాల్, సిఐలు వేణుగోపాల్‌రెడ్డి, వినాయక్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# దశాబ్ది కాలంలోనే శతాబ్ది అభివృద్ధి : కలెక్టర్



రైతులనుద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**మర్కుక్, జూన్ 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలలో రాష్ట్రం సాధించిన విజయాలను వివరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మర్కుక్ రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా గౌరారం క్లస్టర్ వ్యవసాయాధికారి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సందేశాన్ని చదివి వినిపించగా జిల్లా వ్యవసాయాధికారి శ్యాంప్రసాద్, జిల్లా ఉద్యానవన అధికారి సునీతలు తొమ్మిది సంవత్సరాల కాలంలో వ్యవసాయం, ఉద్యానవన రంగాలలో సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతతో దశాబ్ది కాలంలోనే శతాబ్ది అభివృద్ధిని సాధించడమే కాకుండా మరో శతాబ్ది అభివృద్ధికి పునాది వేశారని అన్నారు. సాగునీరు లేక ఎడారులుగా తలపించిన పల్లెలు నేడు రాష్ట్ర ప్రభుత్వం కృషితో సాగునీరు ప్రాజెక్టులను నిర్మించడంతో ప్రతి గ్రామంలో చెరువులు నీటితో నిండి పంటపొలాలు పచ్చదనంతో విరాజిల్లుతున్నాయన్నారు. తాను ఉద్యోగంలోకి వచ్చిన కొత్తలో 2012లో ఎండాకాలం వచ్చిందంటే సమ్మర్ యాక్షన్ ప్లాన్ చేసి ట్రాక్టర్ల ద్వారా, బోరు బావులను రిపేర్లు చేయడం ద్వారా, పెద్ద రైతుల బావుల నుండి మోటార్లతో నీటిని తోడి ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయడం జరిగేదన్నారు. కానీ నేడు ఇంటింటికి నల్లాల ద్వారా మిషన్ భగీరథ శుద్ధమైన నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా సకాలంలో ఎరువులు, విత్తనాల సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణతో రైతులు వ్యవసాయం అభివృద్ధి సాధించిందన్నారు. ఉచిత విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం తదితర అన్ని రంగాలలో ముఖ్యమంత్రి చొరవతో పురోగతి సాధించినట్లు తెలిపారు. అనంతరం రైతులకు జిల్లా కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మర్కుక్ సర్పంచ్ భాస్కర్, డిఆర్‌డిఏ అడిషనల్ పిడి కౌసల్యాదేవి, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎంసి ఛైర్మన్ జహంగీర్

### డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ జహంగీర్

**ములుగు, జూన్ 3 (ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ జహంగీర్, ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్, జెడ్పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకుడు జుబేర్‌పాషాలు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ములుగు మండలంలోని ములుగు, తునికిబొల్లారం, కొక్కొండ రైతు వేదికల వద్దకు ప్రతి నుండి రైతులు ట్రాక్టర్లలో అత్యధిక సంఖ్యలో వచ్చారు. మార్కెట్ యార్డు నుండి ఏఎంసి ఛైర్మన్ జహంగీర్, వైస్ ఛైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరై సంబరాలు జరుపుకున్నారు. ములుగు రైతు వేదికలో జరుగుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతులు వ్యవసాయంపై ఆధారపడి దేశానికే అన్నం పెట్టే రైతన్నగా అండగా నిలుస్తున్నారని, ప్రపంచంలోని మిగతా దేశాలు వారికి సరిపోయే విధంగా 30 నుంచి 40 శాతం ప్రజలు వ్యవసాయం చేస్తున్నారని, కానీ తెలంగాణలోని రైతులు పండించిన పంటలను మిగతా దేశాలకు ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం జహంగీర్, అంజిరెడ్డిలు మాట్లాడుతూ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రైతులు మోసపోగా ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని, రైతులు ఆర్థికంగా ఎదిగే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి జలాశయాల నిర్మాణం చేపట్టి రైతుల వెనువెంటే ఉంటూ వారి బాధలు తెలిసిన సిఎం కెసిఆర్ రైతుల కోసం పెట్టుబడి సహాయంగా రైతుబంధు, ప్రమాదవశాత్తు రైతు చనిపోతే రైతుబీమా, ఉచిత కరెంటు, పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, బడుగు బలహీన వర్గాల కోసం మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపారని వారు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన రైతులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ నరేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణేష్‌గుప్త, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, రైతు సమన్వయ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు
### -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మద్దికుంట గ్రామంలో జరిగిన కార్యక్రమానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్‌లు హాజరై ప్రసంగించారు. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం రైతులు పంటలను సాగు చేసుకోవాలని, ఫలితంగా ఆర్థికంగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. మండలంలోని ఆరూర్, పెద్దాపూర్, ఆత్మకూరు, కొల్కూర్, ఎన్కెపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రవీందర్‌రెడ్డి, సమీనా అంజుమ్, అనిత, గీత, రమేష్, శ్రీహరి, సలావుద్దీన్, ఆరిఫోద్దిన్, శ్రీధర్, ప్రేమయ్య, నరహరిరెడ్డి, మధు, అల్లం లలిత, ప్రసాద్ గౌడ్, హనుమంత్‌రెడ్డి, సంగమేశ్వర్, సిద్దన్న, నగేష్, కాసాల బుచ్చిరెడ్డి, సునిత సుధాకర్, దశరథ్, లక్ష్మారెడ్డి, అమరేందర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, నల్లల కుమార్, నారాయణ, కృష్ణ, నర్సింలు, యాదగౌడ్, శ్రీశైలం, సత్యనారాయణ, మనోహర్ చక్రవర్తి, రాందాస్, భీమన్న, పెద్ద గొల్ల ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, మాధవరెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పూ, సౌమ్య, మాణాఇక్, తోట యాదమ్మ కిష్టయ్య, రాములు, శేఖర్, నరేష్‌గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మహార్యాలీని జయప్రదం చేద్దాం

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:** ఈ నెల 4వ తారీఖున హైద్రాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే వీరశైవ లింగాయత్ మహార్యాలీని జయంప్రదం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పృథ్వీరాజ్ మాట్లాడుతూ హైద్రాబాద్‌లో జరిగే మహార్యాలీకి సంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో వీరశైవులు తరలాల్సిన అవసరం ఉందన్నారు. వీరశైవుల అభ్యున్నతికై 10వేల కోట్లతో ఫైనాన్స్ కల్పించి 90 శాతం సబ్సిడీపై రునాల ఇప్పించాలని, రాకీయంగా వీరశైవ లింగాయత్‌లకు వచ్చు శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లు యంసంగిశెట్టి, పి బస్వరాజ్, కె విజయ్, పి మహేష్, సంగన్న, రాజేశ్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రైతురాజ్యం నడుస్తుంది
### ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



ఎడ్లబండిపై రైతువేదికకు వస్తున్న ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్

**అల్లాదుర్గం, మే 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం నడుస్తుందని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. అల్లాదుర్గంతో పాటు గడి పెద్దాపూర్, చేవెళ్ల, ముస్లాపూర్, గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముస్లాపూర్‌లో రైతు దినోత్సవవేడుకల్లో ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పాలనలో రైతులకు స్వర్ణ పథకాలు అందుతున్నాయని రైతుల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసేలా పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ముశ్లాపూర్‌లో ఎడ్లబండ్లతో భారీగా ర్యాలీతో రైతువేదిక వద్దకు చేరుకున్నారు. ఈ ఎండ్లబండ్లపై ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌టిఆర్ఎస్ నాయకులు ఊరేగింపుగా రైతువేదిక వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యేరైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయరంగం సాధించిన పురోగతిని ప్రజలముందు ఉంచాలని లక్ష్యంగా ఈ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. మండలబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింలు, నాయకులు సాయిబాబా, ప్రకాష్, అల్లాదుర్గంలో ఎంపిపి అనిల్‌కుమార్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షు డు అంజియాదవ్, ఎంపిటిసిలు వార్డు సభ్యులు, చేవెళ్లలో మాజీ ఎంపిపి కాశీనాథ్, నాయకులు కోరుమోని ప్రభు పాల్గొన్నారు.



1వ వార్డు చిన్నతోకట్టలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : జంపప్రతాప్

అడ్డగుట్ట, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. 1వ వార్డు చిన్నతోకట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్నాంజనేయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆలయంలో పంచామృతాభిషేకంతో పాటు హోమం వంటి కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు టీ.ఎన్.మురారి, శేఖర్ యాదవ్, ముఖేశ్ యాదవ్, జగన్నాథ్, మెట్టు, అరుణ్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, కొండల్, కె.ఎస్.రెడ్డి, జక్కుల ఆయిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీతోనే తెలంగాణ వచ్చింది : బొల్లు కిషన్



జెబిఎస్ వద్ద సోనియా గాంధీకి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: యూపిఏ మాజీ చైర్‌పర్సన్ సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బొల్లు కిషన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ (దేవుడు) ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందికంటి రవి, గజ్వేల్ భరత్, బాబురావ్, అడ్వకేట్ వినేయ్, తదితరులు పాల్గొన్నారు. సంజీవ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ బట్టీ బస్తీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తా



సెంట్రల్ బట్టీలో పర్యటిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

తిరుమలగిరి, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిసెంట్రల్ బస్తీలో మాజీ బోర్డు పా ్యరసాని శ్యామ్‌కుమార్ ఇంటింటికి పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కంటోన్మెంట్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో ప్రధానంగా డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలు ఉన్నాయని బస్తీ వాసులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలో నెలకొన్న సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్,రాజా సింగ్, బిఆర్ఎస్ 7వ వార్డు ఉపాధ్యక్షులు యశ్వంత్ కుమార్, చిన్నా, శకుంతల, శ్యామ్ కుమార్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ కారులకు సన్మానం



ఉద్యమ కారులను సన్మానిస్తున్న గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్

**బేగంబజార్..** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం పోరాడిని ఉద్యమ కారులను బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ కారులను ఇంటికి వెళ్లి సన్మానించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ట్యాంకు బండ్ సమీపంలో త్వరలోనే అమర వీరుల స్థూపాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పర్యావరణాన్ని రక్షించేందుకు సైకిల్ తొక్కాలి

**మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.తిరుపతిరావు**



బైస్కిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ విసి తిరుపతిరావు

తార్నాక, జూన్ 3 ప్రభాతవార్త: ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని రక్షించుకునేందుకు సైకిల్ తొక్కాలని ఓ.యూ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.తిరుపతిరావు పేర్కొన్నారు. వరల్డ్ బైస్కిల్ డేను పురుస్కరించుకొని తార్నాక నాగార్జుననగర్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అసోసియేషన్ అధ్యక్షులు ప్రొ.తిరుపతిరావు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, ఈసీ మెంబర్ సంధ్యారాణితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ సైకిల్ తొక్కడపై ప్రజల్లో అవగాణ కల్పించేందుకు ర్యాలి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, ఈసి మెంబర్ సంధ్యారాణి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం కోసం ఫిజికల్ యాక్టివిటీస్ ఉండాలని, సైకిల్ తొక్కేందుకు పిల్లలను ప్రొత్సహించాలని కోరారు. ఆర్‌బిఎల్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగ్య, గంగాలక్ష్మి, కృష్ణమాచారి, భాస్కర్‌తో పాటు పలువురు పిల్లల పేరేంట్స్ పాల్గొన్నారు.

## హోమియో వైద్యుల సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి తదితరులు

నాచారం, జూన్ 3 ప్రభాతవార్త: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్(ఐఐహెచ్‌పి) తెలంగాణ రాష్ట్ర 3వ హోమియో వైద్యుల సదస్సు ఈ నెల 25న రామంతాపూర్‌లోని విజయా ఇంద్ర ఇంపిరియా హాల్లో జరుగనుందని ఐఐహెచ్‌పి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ వైద్య సదస్సుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిద రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది హోమియో వైద్యులు పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వైద్య సదస్సులో హోమియో వైద్యానికి సంబందించిన విజ్ఞాన సదస్సులు, ప్రముఖ హోమియో వైద్యులకు సన్మానం, కొత్త సభ్యులకు సర్టిఫికెట్లను అందజేయడంతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. ఈ సదస్సుకు సంబందించిన బ్రోచర్‌ను శనివారం తెలంగాణ నీటి పారుదల శాఖ చైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలా చారి విడుధల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐఐహెచ్‌పి కార్యదర్శి డా.ఎమ్.ఎన్ రాజు, కన్వీనర్ సిఎంఈ డా. జి.చంద్రశేఖర్ రావు, లేడీస్ రిప్రజెంటీవ్ డా. వి.పద్మజా రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి

**బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి డిమాండ్**

సైఫాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: ఇంజనీరింగ్, పిజి, ఎంబిఎ, ఎసిఎ తదితర వృత్తి విద్య కోర్సులు చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం ఫీజులు చెల్లించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పది వేల ర్యాంకు లోపు విద్యార్థులకు మాత్రమే ఫీజులు చెల్లిస్తామన్న నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయాలని, పై కోర్సులు చదువుతున్న విద్యార్థులందరికి ఏలాంటి షరుతులేకుండా ఫీజులు చెల్లించాలని కోరారు. గతంలో ప్రభుత్వం ర్యాంకులతో సంబంధం లేకుం డా ఫీజులు చెల్లించిందని, ఆ పద్దతిని కొనసాగించి విద్యార్థులు విద్యను అభ్యసించేలా చూడాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు 20 వేల రూపాయలు చెల్లించాలని కోరారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సబ్సీడి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 5 లక్షల 77 వేల మంది బిసిలకు తక్షణమే రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై సిఎం కెసిఆర్ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు తగు నిర్ణయిం తీసుకుని బిసిలకు న్యాయం చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని జిల్లపల్లి అంజి హెచ్చరించారు.

## కడక్‌పుర పాఠశాలకు గేట్లను తక్షణమే ఓపెన్ చేయాలి : క్రిషాంక్

కంటోన్మెంట్, జూన్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి కడక్‌పురా ఫైజాన్ పాఠశాలకు వెళ్లే దారిని వెంటనే ఏర్పాటు చేయాలని మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె క్రిషాంక్ డిమాండ్ చేశారు. శనివారం 1వ వార్డు కడక్‌పుర బస్తీ వాసులతో ఏర్పాటు చేసిన మొహాల్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఫైజాన్ స్కూల్‌కు వెళ్లే దారి కోసం 2003లో ఆర్మీ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నప్పటికి నేటికి అనుమతించకపోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హారీఫ్,మొహిన్, సయ్యద్ షిరాజ్, అమీర్, సులేమాన్,విజయ్, ముక్తర్, చోటూ, మొని తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న మేరు కులవృత్తిని ఆదుకోవాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్య**



తెలంగాణ మేరు రిజిస్టర్డ్ సంఘాల ఐక్యవేదిక జేఏసీ ధర్నాలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

ధర్నాచౌక్, జూన్ 3, ప్రభాతవార్త: అంతరించిపోతున్న మేరు కులవృత్తిని ప్రభుత్వం ఆదుకుని ప్రొత్సహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ మేరు రిజిస్టర్డ్ సంఘాల ఐక్యవేదిక జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మునిగాల రాము ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కుట్టుపని మీద ఆధారపడి జీవించే మేరు కులస్థులు అన్నిరంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. మేరు కులవృత్తిదారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, మేరు కులవృత్తిదారులు చేసే న్యాయపోరాటానికి తన మద్దతు ఉంటుందని తెలిపారు. చైర్మన్ మునిగాల రాము మాట్లాడుతూ మేరు కుల వృత్తిదారులకు మేరు బందు ద్వారా ఆర్థిక సాయం అందించాలని, కుట్టుపనిపై ఆధారపడి బతుకుతున్న మేరు కులస్థులలో 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ మేరు కుల వృత్తి యువతను ఆదుకునే విధంగా అన్ని జిల్లా పట్టణ కేంద్రాలలో 5000 కుట్టు మిషన్లతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు ఏర్పాటుచేసి, ప్రభుత్వ బట్టల స్టిచ్చింగ్ టెండర్లు మేరు కులస్థులకే కేటాయించాలని కోరారు. మహిళలకు నిఫ్ట్ ద్వారా బోటిక్ ట్రైనింగ్ ఇచ్చి సబ్సిడీ లోన్స్ ద్వారా షాపులు పెట్టుకునేందుకు ప్రొత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ వ్యవస్థాపకులు సంఘ వెంకట్రాజం, మునిగాల రమేష్‌లు మాట్లాడుతూ కొన్ని కుల వృత్తులకే పరిమితమైన ఐదు లక్షల ఇన్సూరెన్స్ మేరు కుల వృత్తిదారులకు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న మేరు ఫెడరేషన్ లేదా కార్పోరేషన్ ఏర్పాటుచేసి నిధులు కేటాయించి, మేరు కులవృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మేరు కులవృత్తిదారుల టైలరింగ్ షాపులకు కూడా ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, మేరు కులాన్ని కూడా గుర్తించి ఎంఎల్సీ, ఎంఎల్ఏ, ఎంపీ మరియు వివిధ నామినేటెడ్ పోస్టులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్విన్‌సిటీస్ చైర్మన్ సింగు విష్ణు, వైస్ చైర్మన్ మేడిగ సంతోష్‌కుమార్, నోముల శాంతికుమార్, కొలకం శ్రీనివాస్, శ్యాంప్రసాద్, కొత్త నరసింహస్వామి, యుగేందర్, రాజు, ప్రకాష్, అరుణ్‌కుమార్, కీర్తి జయంత్ కుమార్, బోలకొండ రవితేజ, రాయబారపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షలతో పార్కు సుందరీకరణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పోరేటర్



అధికారులు, ప్రజలతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జూన్ 3 ప్రభాతవార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమ్‌నగర్ లోగల సునర్ భౌలిలో 30 లక్షల రూపాయలతో నూతనంగా పార్కులో సుందరీకరణ పనులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ్‌నగర్ ప్రజల సౌకర్యార్థంఆహ్లా దకరమైన వాతావరణ అందించడానికి, పచ్చని పరిసరాలతో పార్కును ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం ఆయన పటేల్‌నగర్‌లోని రాజయ్య గల్లీలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను ఆయన పరిశీలించారు. సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే అంబర్‌పేట డివిజన్‌లో ఒక పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు ప్రేమ్‌నగర్‌లోని సునర్‌భౌలిలోని 30 లక్షలతో పార్కును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం విశ్వేశ్వర్‌రావు, మేనేజర్ యాదగిరిరెడ్డి, ఎఇ మజీద్, వర్క్ ఇనెస్పెక్టర్ నరసింహ, రమేష్, దుర్గా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాఫర్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రద్దీని అరికట్టడంలో పోలీసుల నిర్లక్ష్యం



సాయినాధపురం వెళ్లే దారిలో ట్రాఫిక్ జామ్

కుషాయిగూడ, జూన్ 3 ప్రభాతవార్త : కుషాయిగూడ మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డాక్టర్ ఏఎస్‌రావు నగర్ కాప్రా ఈసీఐఎల్ చర్లపల్లి సైనిక్‌పురి జమ్మిగడ్డ చక్రిపురం ప్రాంతాలలో నిత్యం వేల సంఖ్యలో తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు అరికట్టే ప్రయత్నంలో ఆయా స్థావరాలలో ఏర్పాటు చేయాల్సిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌లను ఏర్పాటు చేయకుండా కేవలం మొక్కుబడిగా విదుదల నిర్వహణ చేస్తున్న కారణంగా ట్రాఫిక్ సమస్య నిత్యం చోటు చేసుకుంటుందని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ పరిధిలోని సాయినాధపురం వెళ్లే చౌరస్తాలో క్రోమ ట్రెండ్జ్ షోరూం వద్ద ప్రతినిత్యం కానిస్టేబుళ్ల సాయంత్రం 6 గంటల వరకే ఉంటూ మొక్కుబడి విధులు నిర్వహిస్తూ వెళ్లిపోవడంతో ఏడు గంటల నుండి 9గంటల వరకు అడ్డు అదుపు లేకుండా చౌరస్తా నుండి వచ్చే నాలుగు వైపులా వాహనాలు ఇష్టానుసారంగా దూసుకెళ్లడంతో ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంతా ఇంత కావని స్థానికులు అవస్థలు పడుతున్నారు. వ్యక్తిగత వసూళ్లపై ఉన్న శ్రద్ధ ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ పోలీసులకు లేవని అనడానికి ఈ ట్రాఫిక్ సమస్య నియంత్రించకపోవడమే నిదర్శనమని ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య ఉద్భవించే ఏడు నుంచి తొమ్మిది గంటల ప్రాంతంలో ఉండవలసిన ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర రెవెన్యూ పై దృష్టి సారిస్తూ ఏఎస్ రావు నగర్ సాయినాధపురం వెళ్లే రోడ్డు వద్ద తోపాటు కాప్రా చౌరస్తా నుండి పాత మున్సిపల్ కు వెళ్లే రహదారిలో పోలీసులను పెట్టకుండా అర కిలోమీటర్ పాటు భారీ కేడ్లను అమర్చి చేతులు దులుపుకోవడం ఎందుకు నిదర్శనం. డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రాంతంలో ముందుగా కానిస్టేబుల్ డ్రంకన్ కేసులో ఉన్నవారికి వీడియో తీయకుండా ఈ కేసులో ఇరికించకుండా ఉండడానికి ముడుపులు ఆశ చూపుతూ కేసు నుండి బయటపడే లాలూచీ మార్గం చూపుతున్నారనేది ఆరోపణ. కానిస్టేబుల్ కి అంతో ఇంతో ఇస్తే పొమ్మనడం లేదంటే డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇరికించడం జరుగుతున్నాయని అనేకమంది బాధితులు ఆరోపిస్తున్నారు. అనేక ఈసీఐఎల్ సైనిక్పురి చౌరస్తాలను మినహాయిస్తే అనేక ట్రాఫిక్ రద్దీ చౌరస్తాలలో ఎక్కడ ట్రాఫిక్ కానిస్టేబుళ్ల కనిపించక పోవడం వీరి విధి నిర్వహణ చిత్తశుద్ధి లోపానికి తారకానం అని వారు ఆరోపిస్తున్నారు. కిందిస్థాయి పోలీసులను అనుసరిస్తున్న విధి రహిత విధానాన్ని పై ఆరా తీసి కఠిన చర్యలు తీసుకొని ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి చారించాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉద్యోగులకు హెల్త్‌కారులు జారీ చేయాలి : ముజీబ్‌హుస్సేనీ



ర్యాలీలో పాల్గొన్న టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, జూన్ 3 ప్రభాతవార్త: తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున్న ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా బయలు దేరి అమరవీరు స్థూపం వద్ద నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో గత తొమ్మిది సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని వివరించేందుకుగాను దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం సంతోషదాయక మన్నారు. వేతన బకాయిలు,పి ఆర్.సి కమిటిని ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,బాలరాజ్, కె.శ్రీనివాస్,ఖలీద్ అహ్మద్, వైదిక్‌శాస్త్రి,శంకర్,శ్రీధర్, కుత్బీద్దీదున్,ముకీం,దేవేందర్, రజ్వీ,కృష్ణ,వెంకట్,ప్రభాకర్ జిల్లా వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## గానసభలో 'కవి సమ్మేళనం'



కవులను సత్కరిస్తున్న కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన రాష్ట్రమంతటా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది సంబరాలు ఆరంభం సందర్భంగా 'కవిసమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ప్రముఖ కవులు పెద్దూరి వెంకటదాసు, రఘుశ్రీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబల్ల జనార్దన్,సాహితీవేత్త చిక్కారామదాసు, రఘువీర్ ప్రతాప్, ప్రదీప్, మిద్దె సురేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అవతరణ అంశంపై కవులు నిర్వహించిన కవిసమ్మేళనం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కవిసమ్మేళనంలో పాల్గొన్న వారందరిని కళావిఎస్.జనార్దనమూర్తి సత్కరించి అభినందించి ప్రసంగించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో గానసభ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ఉద్యమంలో కవుల పాత్రను గుర్తించి కవిసమ్మేళనం నిర్వహించామన్నారు. తెలుగువారంతా ఒక్కటిగా దేశ ప్రగతికి దోహదం చేయాలన్నారు. కవులు ఇంతమంది పాల్గొనడం ఆనందంగా ఉందని, గ్రంథావిష్కరణకు సహకరిస్తామన్నారు.

## త్యాగరాజస్వామి కీర్తనలు గోష్ఠిగానం

**మృదంగ విద్వాంసులు యెల్లా వెంకటేశ్వరరావుకు సత్కారం**

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రముఖ శాస్త్రీయ సంగీత సంస్థ రామానుజ కళా సాంస్కృతిక నైపుణ్యాభివృద్ధి సంస్థ స్థాపకుడు అనీల్‌కుమార్ నిర్వహణలో శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి జయంతిని పురస్కరించుకుని ఆయన విరచిత పంచరత్న కీర్తనలు గోష్ఠిగానం హృద్యంగా జరిగింది. శాస్త్రీయ సంగీత గాయకులు డాక్టర్ వైద్యనాథన్ నిర్వహణలో గోష్ఠిగానం జరగగా విఖ్యాత మృదంగ విద్వాంసులు డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు శిష్యులు డాక్టర్ డిఎస్ఆర్.మూర్తి బృందం మృదంగ లయ విన్యాసం, హేమ బృందం వీణావాదనం శ్రోతలను పులకితులు చేసాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సివిల్ సర్వీసెస్ విశ్రాంత ఉన్నతాధికారి చక్రవర్తి, సంగీత విదుషి డాక్టర్ హరిప్రియ పాల్గొని యెల్లా వెంకటేశ్వరరావును సత్కరించి ప్రసంగించారు. ఎల్లలు దాటిన మృదంగ విన్యాస ప్రావీణుడు యెల్లా వెంకటేశ్వరరావు అని కొనియాడారు. విజ్ఞానసమితి అధ్యక్షుడు సూరి వెంకటేశ్వర్లు, కాసాగరం అధ్యక్షుడు నారాయణ్ పాల్గొన్నారు.

## మైనార్టీలు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి



కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : మైనార్టీలు అన్ని రంగాలలోను మరింత అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారీక్ అన్సారీ అన్నా రు. పాతబస్తీ మొగ ల్‌పురలోని జామైతుల్ మోమినాథ్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీల విద్యార్థుల కోసం రెసిడెన్సియల్ పాఠశాలలను నెల కొల్పొందని తెలిపారు.మైనార్టీలు విద్యా పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.హాఫీజ్ మౌలానా మహ్మద్ ముజాఫర్ హుస్సేన్ ఖాన్ బందీ నవాజ్,న్యాయవాది వహీద్ అహ్మద్, జామైతుల్ మోమినాథ్ ప్రిన్సిపాల్ ముఫ్తీయా హాఫీజ్ రిజ్వానా జరీనా,డాక్టర్.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ మస్తాన్ అలీ ఖాద్రి, డాక్టర్.ముఫ్తీ హాఫీజ్ మహ్మద్ సాబేర్ పాషాతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లాల్‌దర్వాజ శ్రీ సింహవాహినీ ఆలయ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం : మంత్రి తలసాని



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన లాల్ దర్వాజ శ్రీ సింహ వాహినీ దేవాలయం కమిటి ప్రతినిధులు

చార్మినార్, జూన్ 3 ప్రభాతవార్త : ఎంతో చరిత్ర కలిగిన లాల్ దర్వాజ శ్రీ సింహ వాహినీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించ నున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.పాతబస్తీ లాల్‌దర్వాజ శ్రీ సింహవాహినీ దేవాలయం కమిటి నూతన కార్యవర్గ సభ్యులు శనివారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి,విస్తరణ పనులు కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు.త్వరలో ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నపట్లు ఆయన తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో లాల్‌దర్వాజ శ్రీ సింహవాహినీ ఆలయ కమిటి చైర్మన్ రాజేందర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మారుతిరావు,కోశాధికారి సురేందర్ ముదిరాజ్,అరవింద్ కుమార్ గౌడ్,కె.వెంకటేష్ పాల్గొన్నారు.

## గిరిజనేతరులకు పోడుభూముల పట్టాలు ఇవ్వవద్దు

**ఒయు జేఏసీ జనరల్ అధ్యక్షులు గడ్డం శ్రీరాం**



మాట్లాడుతున్న జేఏసీ జనరల్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం శ్రీరాం

తార్నాక, జూన్ 3 ప్రభాతవార్త: గిరిజనేతరులు పోడుభూములను అక్రమ మార్గంలో కాజేస్తున్నారని ఓ.యూ జేఏసీ అధ్యక్షులు గడ్డం శ్రీరాం పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ.యూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు గిరిజనేతర సంతానం ఎస్టీలుగా ఎజెన్సీలో చలామణి అవుతూ గిరిజన చట్టాలకు తూట్లుపొడుస్తున్నారని ఈ విషయం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గడ్డం శ్రీరాం డిమాండ్ చేశారు. పోడుబూములను కాజేసేందుకు 2005 నుంచి నేటి వరకు 40 శాతం పోడును నరికింది గిరిజనేత సంతానాలకు చెందిన వారే అని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు పుట్టిన సంతానాల కుల ధృవీకరణ పత్రాల పై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే కలెక్టర్ ద్వార విచారణ చేపట్టి గిరిజనేతర స్త్రీ, పురుషుల సంతాన సర్టిఫికెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు అక్రమ పద్దతుల్లో గిరిజన సర్టిఫికెట్లను పొందడం ద్వార ఏజెన్సీలో భూమిపై అక్రమంగా హక్కును పొందుతున్నారని వారిని గుర్తించి చర్యలు తీసుకొని పోడుభూముల సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని గడ్డం శ్రీరాం కోరారు. ఈ కార్యక్రమంలో ఓ.యూ జేఏసీ కో ఆర్డినేటర్ అరవింద్, ప్రేమ్ నాయక్, శుభాష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, జూన్ 3 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు పేదవర్గాలను చేరదీసి ఆదుకోవాల్సిన గురుతర బాధ్యత ఉందని బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ అన్నారు. బిఆర్ఎస్ యువనేత నితిన్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లిలో అల్పాహారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం ముఠాజైసింహ ప్రారంభించి ప్రసంగించారు. సేవాగుణం చాలా గొప్పదని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నెదామోదర్‌రెడ్డి, ఎం.వి.జనార్దన్, ముఠాశిసింహ్, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌నేత, బాబు, అనుదీప్, సాయి, శేఖర్, గౌతమ్, టీవీ.రాజు, సత్యనారాయణ, సింగ, పివి. శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.


జగదేవ్‌పూర్‌లో కేక్ కట్‌చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

## ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు

**జగదేవ్‌పూర్, జూన్ 3 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రం లోని స్థానిక ఎల్లమ్మ దేవాలయం వద్ద మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డిల ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎల్లమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంత్రి హరీష్‌రావు పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వెన్నంటే ఉండి కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు మంత్రి హరీష్‌రావు అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో అడుగడుగునా అహర్నిశలు శ్రమిస్తున్న మహోన్నతమైన వ్యక్తి హరీష్‌రావు అని కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో హరీష్‌రావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని అన్నారు. మున్ముందు రాష్ట్రంలో ఉన్నత పదవులు పొంది తెలంగాణ ప్రజల గుండెల్లో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేషంగౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్‌ముదిరాజ్, జగదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ కొంపల్లి కరుణాకర్‌ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్‌గుప్త, రాజేశ్వరి రవి, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు పిట్టల అంజయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు


మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు శనవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని మంత్రి నివాస గృహంలో ఎమ్మెల్యే తన అనుచరులతో చేరుని మంత్రికి పుష్పగుచ్చాలు అందించి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేవం, నాయకులు సుభాష్‌రెడ్డి, నామ రవికిరణ్, డాక్టర్ చంద్రశేఖర్, ప్రణీత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రికి ఢిల్లీ వసంత్ జన్మదిన శుభాకాంక్షలు

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక ఉద్యమ కారులు ఢిల్లీ వసంత్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకుని పుష్పగుచ్చాలు అందించి హ్యాపీ బర్త్‌డే చెప్పారు.

## మంత్రి హరీష్‌రావుకు జడ్పీటిసి హ్యాపీ బర్త్‌డే

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావుకు శనివారం జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకుని పుష్పగుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి హ్యాపీ బర్త్‌డే తెలిపారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, దశాబ్ది ఉత్సవాలపై ఆరా తీసినట్లు జడ్పీటిసి స్వప్న పేర్కొన్నారు.

## ఎంఐజి మహిళా భవన్‌లో మంత్రి జన్మదిన వేడుకలు



ఎంఐజి కాలనీ మహిళా భవన్‌లో మంత్రి హరీష్‌రావు జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్న కార్పోరేటర్ దృశ్యం

**రామచంద్రాపురం, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు 51వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో గల మహిళా భవన్‌లో కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మంత్రి హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి 50వేల రూపాయల తన స్వంత డబ్బులతో మహిళా భవన్‌లో శిక్షణ అందుకుంటున్న 5 మంది మహిళలకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద కుట్టు మిషన్లు అందించారు. ఈ సందర్భంగా మహిళలు కార్పోరేటర్‌ను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలి


బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దశంకరంపేట, జూన్3 ప్రభాతవార్త:** బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దశంకరంపేటలోని పూసల గల్లి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరళ ఆధ్వర్యంలో శనివారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మూడు సంవత్సరాలు కలిగిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని, ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కమల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌పై అధికారులకు అవగాహన

**జహీరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తారీఖున పట్టణంలోని కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై అయా శాఖల అయా శాఖల అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి కె సూరి కృష్ణ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి జి అనూషలు న్యాయవాదులకు, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. లోక్ అదాలత్‌లో కల్గే ప్రయోజనాలపై కక్షిదారులకు, బాధితులకు అవగాహన కల్పించాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాలోమన్, ఎపిపి శ్రీపాల్‌రెడ్డి, డిఎస్‌పి రఘు, జహీరాబాద్ సిఐ తోట భూపతి, ఎస్ఐలు, పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


ఎడ్లబండ్లతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం


రైతు వేదికలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం


ఎర్రవల్లిలో ఎడ్లబండ్ల ఊరేగింపు దృశ్యం

# రెండో రోజు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/బెజ్జంకి/కొమురవెల్లి/నంగునూర్/తొగుట/చిన్నకోడూరు, జూన్ 3, ప్రభాత వార్త :** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శనివారం రైతు దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేశారు. రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి 9 యేండ్లలో వ్యవసాయం, ఉద్యానవన రంగాలల్లో సాధించిన ప్రగతిని ప్రజాప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు సహపంక్తి భోజనాలు చేశారు. జిల్లాలోని మర్కుక్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ పాల్గొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఎఎంసి చైర్మన్ మచ్చ విజతవేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే చిన్నకోడూరు మండలం చంద్లాపూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. అలాగే కుకునూర్‌పల్లి మండలం మేదినీపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంఐడిసి రాష్ట్ర చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మలు పాల్గొని మాట్లాడారు. కొమురవెల్లి మండలంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు.

### బెజ్జంకిలో..

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దాచారం, పెరుకబండ, గాగిళ్లాపూర్, బేగంపేట, కల్లేపల్లి గ్రామాలలోని రైతు వేదికలను అందంగా ముస్తాబు చేసి బతుకమ్మ, బోనాలతో మహిళా రైతులు ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, చెలుకల సబిత, కచ్చు రాజయ్య,సంతోష్, అంజయ్య, రేణుకాశ్రీ, మౌనిక, తేజస్వీ, శ్వేత, సాయి, సాయిచరణ్ పాల్గొన్నారు.

### తొగుటలో..

రైతు హితమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎఎంసి చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో అయన పాల్గొని


రైతు దినోత్సవంలో మాట్లాడుతున్న రోజాశర్మ


రైతు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


వడ్డేపల్లిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ యాదగిరి

మాట్లాడారు. బీడు వారిన పంట పొలాలను పచ్చని పంట పొలాలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సాగు నీరు, విద్యుత్ గోల పూర్తిగా తీరిపోయిందన్నారు. రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దుబ్బాక ఏడీఎ శ్యామ్ సుందర్ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి సందేశాన్ని వివరించారు. అంతకు ముందు అందంగా అలంకరించిన ఎడ్ల బండి, ట్రాక్టర్‌ల ర్యాలీతో డప్పు చప్పుళ్లతో భారీగా సభా వేదికకు చేరుకున్నారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు నర్సింలు, జీడిపల్లి రాంరెడ్డి, వెంకటేశం, మల్లారెడ్డి, మోహన్, లీలాదేవి, జ్యోతి, నర్సింలు,రజిత, మంజుల, కనకయ్య, స్వామిగౌడ్, సురేష్‌గౌడ్, నవీన్‌కుమార్, సంతోష్, పర్శరాములు, రాములు, మల్లేశం, మల్లారెడ్డి, శ్రీశైలం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### చిన్నకోడూరులో..

రైతు సంక్షేమ పథకాలు దేశానికే అదర్శవంతంగా నిలుస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ రైతు వేదికలో తెలంగాణ రైతు దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతుల కళ్ళల్లో అనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఉత్తమ రైతులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళరవిగౌడ్, లింగమూర్తి, సంతోషి, విక్రమాదిత్య, దుర్గారెడ్డి, లక్ష్మీ యాదవరెడ్డి, సాయన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నంగునూరులో..

దేశానికే అదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఎంపిపి జాప అరుణాదేవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని అంక్షాపూర్, నంగునూర్, గట్లమల్యాల, ఖాతా గ్రామాలలో ఘనంగా రైతు దినోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రంగానాయకసాగర్ ద్వారా సాగునీటిని అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం రైతు వేదికల వద్ద రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. అయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు కోల రమేష్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, నాయకులు, కూతురు రాజిరెడ్డి, అజిత్, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, శనిగరం బాబు, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, పుప్పాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లిలో..

మండల పరిధిలోని అయా గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ పాల్గొని మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కొమురవెల్లి పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి మాట్లాడుతు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేస్తున్న ఘతన సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేయడం జరుగు తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తలారి కీర్తన, జడ్పీటిసి సిద్దప్ప, ఎంపిడివో అనురాధ, సర్పంచ్‌లు స్వామి గౌడ్, చెరుకు రమణారెడ్డి, సార్ల లత, ఎంపిటిసిలు సాయిమల్లు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

### మహిళా సర్పంచ్‌కి అవమానం

కాగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కొమురవెల్లి మహిళా సర్పంచ్ లత ఫోటోను ఎంపిడిఓ అనురాధ ప్లెక్సీపై వేయకపోవడంతో వివాదం నెలకొంది. ఫోటోలు ఎందుకు పెట్టలేదని సర్పంచ్ నిలదీయడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఎంపిడిఓ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

### జగదేవ్‌పూర్‌లో..

**జగదేవ్‌పూర్, జూన్ 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలకేంద్రంతో పాటు ఇటిక్యాల, చాట్లపల్లి, తీగుల్, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతు దినోత్సవాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాట్లపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్ గ్రామపంచాయతీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ఊరేగింపును డప్పుచప్పుళ్ళు, డోలు నృత్యాలతో దాదాపు 1500 మందితో రైతు వేదికకు చేరుకొని రైతువేదికలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో ఏఈఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రైతుబీమా, రైతుబంధు లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో రైతుల ఆర్థిక ప్రగతి పెరిగిందన్నారు. ఎంపిటి సిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య మాట్లాడుతూ రైతుబాంధవుడు ముఖ్య మంత్రి కెసిఆర్ అని, రైతులకు 24 గంటల కరెంటు అందించడంతో పాటు కాళేశ్వ రం ప్రాజెక్టు ద్వారా పల్లెలన్నీ పచ్చని పొలాలుగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, చిన్నకిష్టాపూర్, అంతాయ గూడ, రాంచంద్రాపూర్, జంగంరెడ్డిపల్లి, తీగుల్‌నర్సాపూర్ గ్రామాల సర్పంచ్‌లు కర్రోళ్ల కనకయ్య, దుబ్బాక కుమార్, తీగుళ్ళ సత్యం, పంచాయతీ కార్యదర్శులు సాయిబాబా, రవి, ఉప సర్పంచ్ సయ్యద్ అజాం, వార్డు సభ్యులు బరిగె భవాని చంద్రశేఖర్, పర్శరాములు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎగుర్ల కనకయ్య, గణేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### వర్గల్‌లో..

**వర్గల్, జూన్ 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం వర్గల్ మండలంలోని రైతు వేదికల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన విజయాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ఎర్రవల్లిలో ఎడ్లబండ్ల ఊరేగింపు

**మర్కుక్, జూన్ 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్స వాలలో భాగంగా సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో సర్పంచ్ భాగ్య బిక్షపతి ఆధ్వర్యంలో ఎడ్లబండ్లు, బోనాలతో ఊరేగింపును డప్పుచ పుళ్ళతో గ్రామ పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, జెడ్‌పిటిసి మంగమ్మరాం చంద్రం, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, ఉపసర్పంచ్ కనకయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాయపోల్ మండల వ్యాప్తంగా..

**రాయపోల్, జూన్3 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాయపోల్, వడ్డేపల్లి, పెద్ద అరెపల్లి, చిన్న మాసాన్‌పల్లి, గ్రామాల్లో ని రైతు వేదికలలో శనివారం రైతు దినోత్సవ వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. పెద్ద అరెపల్లి రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, వడ్డేపల్లి రైతు వేదికలో జరిగిన వేడుకల్లో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, ఎంపీడీవో మునయ్య, చిన్నమాసాన్‌పల్లిరైతు వేదికల్లో జరిగిన వేడుకల్లో వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, రైతుబంధు మండల అధ్యక్షులు మున్నా, రాయపోల్ రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, డిపిఎం రాజయ్య, ఎపిఎం దుర్గాప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలు వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్,రైతుబంధు, రైతుబీమా, కొండపోచమ్మ సాగర్‌తో చెరువులు, కుంటలు నింపడం, ఊరూరా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు, భూరికార్డుల ప్రక్షాళన, తదితర కార్యక్రమాలపై రైతులకు వివరించారు.కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్, బేగంపేట సర్పం చ్ మద్ద ప్రవీణ్, ఎల్కల్ సర్పంచ్ శ్యామల కుమార్, అం కిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకటనర్సింహారెడ్డి, ఎల్కల్ ఎంపీటీసీ చిన్న పిట్ల వెంకటయ్య, పెద్ద అరెపల్లి సర్పంచ్ కరుణాకర్, రాంసాగర్ సర్పంచ్ సంధ్యగణేష్, మంతూర్ సర్పం చ్ వెంకట్రామారెడ్డి, ఆనాజిపూర్ సర్పంచ్ శోభరాణి, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, తిమ్మక్కపల్లి సర్పంచ్ నిర్మల రాజిరెడ్డి, వీరారెడ్డిపల్లి సర్పంచ్ ఒగ్గు కొమురయ్య, ముంగా జిపల్లి సర్పంచ్ స్వామి, లింగారెడ్డిపల్లి సర్పంచ్ అమృతబాయితో పాటు ఆయా గ్రామాల ఉప సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు పలు పాల్గొన్నారు.

### కౌడిపల్లిలో..

**కౌడిపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు రైతు దినొత్సవ వేడుకలను పురస్కరించుకోని కౌడిపల్లి మండల వ్యాప్తంగా ఉన్న మూడు క్లస్టర్ల రైతు వేదికల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిథులు, రైతన్నలు ఎడ్ల, ట్రాక్టర్లను అత్యాంత్య అంగరంగ వైభవంగా రంగులతో అలకరించి, భారీ బ్యాండ్ మేళాల నడుమ ఆటపాటలతో రైతు దినోత్సవ వేడుకలను శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. తునికి క్లస్టర్ రైతు వేదిక వద్ద రైతు దినోత్సవాలను ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఓ పుణ్యదాసు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామా గౌడులు రైతన్నలతో కలిసి ఎడ్ల ప్రధర్శనలో ఆటపాటలతో భారీ ర్యాలీగా రైదు వేదిక వరకు వెళ్లినారు. మమహ్మద్ నగర్ రైతు వేదిక వద్ద ఉత్సవాలను మమహ్మద్ నగర్ ఎసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బాన్సువాడ దివ్య మహిపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో రైతులు తమ బండ్లను రకరకాల రంగులతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్ల ప్రదర్శనతో ర్యాలీ వచ్చి ఉత్సవాలను జరుపుకున్నారు. మండల కే ంద్రమైన కౌడిపల్లిలో తహశీల్దార్ కమలాద్రి, ఆర్ఐ శ్రీహరి, మమ్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ ర్వ్యంలో రైతన్నలు తీసుకోచ్చిన ఎడ్ల బండ్లను భారీ బ్యాండ్ మేళాలలతో ర్యాలీగా తరలివెళ్లినారు. కౌడిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతు రాష్ట్ర సిఎం రైతు రాజ్యం చేయడానికి గాను రైతు భీమ, రైతు బంద్ పథకాలను అమలు చేసి రైతులను ఆర్థికాభివృద్ధికు తోడుపాడినట్లు ఆయన తెలిపారు. జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు కాలేరు శివాంజనేయులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్కరికి ఇబ్బంది కల్లకుండా అన్ని రంగాలల్లో తెలంగాణ రాష్ట్రంను అభివృద్ధి పర్చి దేశంలోనే రాష్ట్రాని అగ్రగామిగా నిలిపిన మహాను బావుడని అన్నారు. మూడు క్లస్టర్ల వద్ద వీరితోపాటు జేడ్పిటీసి కవితా ఆమర్ సింగ్ రాథోడు, ఎంపిపి రాజు నాయక్, వైస్ ఎంపిపి బోడ్ల నవీన్ గుప్తా, మాజీ వైస్ ఎంపిపి సున్నం సతీష్, ఎట స్వప్న జాదేవ్, ఎంపిటీసిలు శివకు మార్ యాదవ్, కాలేరు మంజుల శివాంజనేయులు, సర్పంచులు సుధాకర్, నరహరీ, ఏల్లం, సంజీవ్, ఎపి ఎం సంగమేశ్వర్, ఆత్మకమీటి డైరెక్టర్లు, సొసైటి డైరెక్ట ర్లు, రైతులు సత్యనారాయణ రెడ్డి, కృష్ణ గౌడు, గౌరి రెడ్డి, వడ్ల బ్రహ్మం, సత య్యగౌడు, మోతీలాల్ గౌడు, ఎఈఓలు పాల్గొన్నారు.


కౌడిపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో ప్రసంగిస్తున్న చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యంల

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జూన్ 3 (ప్రభాతవార్త):** మర్కుక్ గ్రామానికి చెందిన బుర్ర బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే బబ్బూరి శ్రీనివాస్‌గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్‌చారి, బిఆర్ఎస్ నాయకులు ర్యాకం స్వామి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కర్రోళ్ల చింటు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మాదాసు

**గజ్వేల్, జూన్ 3 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత మార్కెట్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్ బాలమణి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, బీమప్ప తదితరులు రక్తదానం చేశారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఐవిఎఫ్ జిల్లా యువజన అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు స్వామిచారి, కౌన్సిలర్లు రజితగౌడ్, బాలమణి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి దాసరి అమరావతి, దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, రహీం, కనకయ్య, బాల్‌కుమార్, సాయిబాబా, ప్రవీణ్, మతీన్, పేపర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంటేరు

**గజ్వేల్, జూన్ 3 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం ఆయన నివాసంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కలిసి పుష్పగుచ్చం, మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నాచారం ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి తదితరులు ఉన్నారు.

## రైతుబంధు దేశానికే ఆదర్శం

### సిర్గాపూర్ ఎంపిపి మైపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి


రైతు దినోత్సవలో మాట్లాడుతున్న ఎంపిపి మహిపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, జూన్ 3 (ప్రభాతవార్త):** రైతుబంధు రైతుభీమా దేశానికే ఆదర్శమని సిర్గాపూర్ ఎంపిపి జారమైపాల్‌రెడ్డి,జడ్పీటీసీ రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిర్గాపూర్ మండల కేంద్రంలో రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఎంపిపి, జడ్పీటిసి మాట్లాడుతూ పంట సాగు సులభతరం చేసేందుకు ప్రభుత్వం ప్రతి 5000 ఎకరాలకు ఓ క్లస్టర్‌గా చేసి ఒక్కోక్లస్టర్‌కి ఒక వ్యవసాయ అధికారిని నియమించిందని అన్నారు. ప్రతి ఎకరాకు 5000 రూపాలయ చొప్పున సంవత్సరంలో రెండు పంటలకు సంవత్సరానికి ఎకరాకు 10వేల రూపాయల పెట్టుబడి సాయం కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రైతు మరణిస్తే వారి కుటుంబానికి భీమా 5 లక్షల రూపాయలను అందిస్తుందన్నారు. నీటి కష్టాలు లేకుండా 24 గంటల కరెంట్ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పగరబాయ్ మాధవరావు, ఎంపిడీవో సుజాత, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సంజీవరావు పాటిల్, ఎంపిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శాఖాధికారికి వినతి పత్రం అందజేత


జిల్లా విద్యా శాఖాధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, జూన్3 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యా శాఖాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, అలాగే నూతన భవనాలు మంజూరైన వాటికి పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను తొందరగా పంపిణీ చేయాలని, పర్మిషన్ లేకుండా బ్రాంచ్‌ల పేరుతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తూ వారు చెప్పిన ధరలకే విద్యార్థులు తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని, దీనిని అరికట్టాలని, పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరడం జరిగిందన్నారు. లేని పక్షాన ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ ఉదయ్, ఏబీవీపీ నాయకులు నితిన్, బద్రి, భాను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**బెజ్జంకి, జూన్ 3, ప్రభాతవార్త :**

విద్యుత్ షాక్‌తో అవు మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన కొరివి మహేష్ అనే రైతుకు చెందిన రూ.70 వేల విలువ చేసే అవు గడ్డి మేసుకుంటూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెల్లడంతో అకస్మికంగా విద్యుత్ షాక్ తగలడంతో అవు మృతి చెందినట్లు రైతు తెలిపారు. జీవనోపాధిగా ఉన్న అవు మృతి చెందడంతో తమ కుటుంబం ఉపాధి కోల్పోయిందని ప్రభుత్వం పక్షణ నష్టపరిహారం అందేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఖమ్మంపల్లిలో పాఠశాలలో బడిబాట కార్యక్రమం

**మునిపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):** ప్రాథమిక పాఠశాల ఖమ్మంపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి లింబాజి మరియు కమ్యూనిటీ మోబిలేషన్ సమగ్ర శిక్షా అధికారి వెంకటేశ్వం ప్రారంభించారు. గ్రామంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్ల ల ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను ప్రైవేట్ స్కూల్‌లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్ర మం ద్వారా అన్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామని ఇంగ్లీష్ మీడియం ప్రతి రోజు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం ఉదయ ం రాగిజావ ఉచి త 2 జతల స్కూల్ యూనిఫాం ఉచిత నోట్‌బుక్స్‌తోపాటు విద్య మొద లగు వసతులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖంరోద్దిన్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాద్యాయులు వినోద్ కుమార్, గోపాల్, ప్రీతి అంగన్వాడి టీచర్ నాగలత పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఇటీవల ఎన్నికైన మంత్రులకు సన్మానం


మంత్రులను సత్కరిస్తున్న దృశ్యం

**మనిపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):** కర్ణాటలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీదర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మున్సిపల్ మరియుహజ్ కమిటీ మంత్రిగా నియమించబడ్డ రహీంఖాన్, మరియు బాల్కి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై అటవీశాఖ మంత్రిగా నియమించబడ్డ ఈశ్వర్ ఖండ్రేలను శనివారం బుదేరాలో కలిసి సన్మానిస్తున్న ఎంపిటీసి పాలడు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి : సర్పంచ్ రమేష్


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్

**మనిపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):** రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మునిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ అన్నా రు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన మునిపల్లి రైతు వేదికలో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సం దర్భగా ట్రాక్టర్లలో రైతులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాని సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. రైతుల రైతుబంధు, రైతుభీమా, 24గంటల ఉచిత కరెంట్ తదితర పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నవీత, ఏవో శివకుమార్, ఏఈవో సంగీత, నాయకులు వార్నాసి సతీష్, నారాయణ, విఠల్, చంద్రయ్య రైతు సమన్వయ సమితి గ్రామాల కోఆర్డినేటర్లు మాలిగామ నర్సింలు వెంకటేశం, రైతులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు శనివారం రాష్ట్ర చేనేత అబివృద్ధి సంస్థ చైర్మేన్ చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని క్యాంపు కార్యలయంలో జరిగాయి. ఈసందర్బంగా చింత ప్రభాకర్ కేక్ కట్‌చేశారు. కార్యాక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ నరహరిరెడ్డి, సిడిసి చైర్మేన్ బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి నర్సింలు, బిఆర్‌నాయకులు డాక్టర్ శ్రీహరి, విజేందర్‌రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు. ఈసందర్బంగా చింతప్రభాకర్ మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు, మంత్రి హరీష్‌రావు సేవలు రాష్టానికి అవసరమని అన్నారు.

## కందిలో కనుల పండువగా రైతు దినోత్సవం


కందిలో రైతు దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణ గౌడ్ దృశ్యం

**కంది, జూన్ 3, ప్రభాతవార్తం** మండల కేంద్రమైన కందిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి రైతు వేదిక వద్దకు ర్యాలీగా చేసుకుని ఉత్సవాలు జరుపుకున్నారు. గిరిజనులు సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సంరద్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడకముందు రైతులు వ్యవసాయం చేసుకునేందుకు తంటాలు పడాల్సి వచ్చేందని, ప్రత్యేక తెలంగాణలో రైతులు వ్యవసాయంను నిత్యం పండుగలా చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. వ్యవసాయ సాగుకు ప్రభుత్వం రైతు బంధు అందించడంతో పంటల సాగుకు ప్రయివేటు అప్పులు చేయాల్సిన దస్థితి లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణాగౌడ్, ఎంపిపి సరళ, కంది సర్పంచ్ విమల వీరేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మధు సూదన్‌రెడ్డి, ఎంపిడిఓ విశ్వప్రసాద్, వ్యవసాయ అధికారి చైతన్య, మోహన్‌రెడ్డి ఖానాఖాన్ పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా హరీష్‌రావు జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 51వ జన్మదిన వేడుకలను శనివారం సదాశివపేట పట్టణంలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, పింఎఆర్ ఫౌండేషన్ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. హరీష్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హరీష్‌రావు నిండు నూరేళ్ల ప్రజా సేవ చేస్తూ సుఖసంతోషాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు రాజు వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.


ఎడ్ల బండి నడుపుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం


మనూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధుల దృశ్యం


ఎడ్ల రేగడి తండాలో ఎడ్లబండితో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, నాయకులు, అధికారుల దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ జగదీశ్వర్ చారి

# రైతు సక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రెండో రోజూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
### ఎడ్లబండ్లపై ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:**
ఎద్దేర్చిన వ్యవసాయం రైతేడ్చిన దేశంలో రాష్ట్రం ఎక్కడ మనుగడ సాధించలేదని, వివిధ రాష్ట్రాలతో పాటు దేశం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాల వైపు చూస్తున్నారని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో అత్యాధునిక పరికరాలతో రైతులు కూరగాయ పంటలు, వ్యవసాయ పంటలు పండించడంలో గుమ్మడిదల రైతులతోనే సాధ్యపడుతుందని అభినందించారు. గుమ్మడిదల మండల కేంద్రంతో పాటు కానుకుంట క్లస్టర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడారు. సుమారు 1200 మంది ఆత్మబలిదానాలతో కూడిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో నాడున్న అభివృద్ధికి నేడు చేసిన అభివృద్ధి మార్పును ప్రజలు పరిశీలించుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రైతు బీమా, రైతుబంధు, ఉచిత విద్యుత్, వృద్ధాప్య పింఛన్లు, కేసీఆర్ కిట్, విద్యా వైద్యం ఒకేసారి 111 హాస్టల్ సౌకర్యం, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌తో పాటు వివిధ మరెన్నో సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో ప్రతి గడపగడపకు అన్యాయాన్ని గుర్తు చేశారు.

న్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, సిద్దన్న పాటిల్ రాజు, రాజేందర్, బిచన్న, నారాయణ, నాగన్న, కిష్టన్న, ఖాయూం, లక్ష్మయ్య, చంద్రయ్య, అధికారులు పాల్గొన్నారు.

**మనూర్ మండలంలో..**

**మనూర్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను మండలంలో ఘనంగా జరుపుకుంటున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైత దినోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన మనూర్‌తో పాటు పుల్‌కుర్తి, రాయిపల్లి, తోర్నాల్ గ్రామాల్లో జరుపుకున్నారు. రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీగా గ్రామంలోని రైతు వేదిక వద్దకు చేరుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. ఎంపిపి అధ్యక్షురాలు జయశ్రీ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు శివాజీరావు మాణిఖ్యం, మాజీ సిడిసి చైర్మేన్ విజేందర్‌రెడ్డి, సోసైటి అధ్యక్షులు గోపాల్, రైతు బంధు సమితి కో ఆర్డీనేటర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గోన్నారు. జిల్లా మంత్రి హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేశారు. అనంతరం ఒకరికోకరు తినిపించుకున్నారు.

**కంగ్టి మండలంలో..**

**సంగారెడ్డి, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కంగ్టితో పాటు రైతు వేదికలు గల గ్రామాల్లో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి పరిసర గ్రామాల రైతులు చేరుకుని ఉత్సవాన్ని ఉత్సాహ భరితంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల నుంచి రైతు వేదిక వరకు రైతులు ఎడ్ల బండ్లతో ర్యాలీగా చేరుకుని ఉత్సవాలను జరుపుకున్నారు. మండలంలోని ఎడ్ల రేగతి తండా

ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుర్తివాడ గ్రామంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో భీమయ్య, జగదీశ్వర్ చారిలు మాట్లాడుతూ రైతులకు ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరంచారు. మండల పరిధిలోని కొడుపాక, కొత్తపల్లి, కుర్తివాడ, పొడిచన్‌పల్లి, మల్లంపేట గ్రామాల్లోని రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు చేరుకుని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా రైతు వేదికలో ఉత్తమ రైతులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిష్టాగౌడ్, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, పాపన్నపేట, మిన్పూర్, ముద్దాపూర్, దౌలాపూర్ గ్రామాల సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి, దానయ్య, పార్వతి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు కుబేరుడు, ఎంపిటిసి సభ్యులు రమేష్ గౌడ్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ పోతాగౌ డ్, బాలరాజు, ఏఈఓ రజిత, మండల నోడల్ అధికారి అంజాగౌడ్, రైతు బంధు సమితి అధ్యక్షులు శ్రీనివా స్‌రెడ్డిడ, కత్తపల్లిలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్ పాల్గొన్నారు.

## సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**టేక్మాల్, జూన్ 3 ప్రభాతవార్త:**
రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ద్వేయమని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. శనివారం టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో నిర్వహించిన తెలంగాణ రైతు దినోత్సవ సంబురాలల్లో పాల్గోని మాట్లాడారు. రైతుల కోసం రాష్ట్రం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక


సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న పట్నం మాణిఖ్యం


న్యాల్‌కల్‌లో రైతు ప్రభును సన్మానిస్తున్న జడ్పీటిసి


ముంగిలో రైతులతో కలిసి ర్యాలీగా వెళుతున్న ఎంపిపి అంజమ్మ దృశ్యం

ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయినప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ సారథ్యంలో చిన్న మండలాలు, చిన్న పంచాయతీలతో పాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు మరెన్నో అభివృద్ధి కార్యాక్రమాలు చేశామన్నారు. డిఆర్‌డిఏ జిల్లా అధికారి శ్రీనివాస్‌రావు, శతాబ్ది ఉత్సవాల ప్రత్యేక జిల్లా అధికారి అరుణ్‌కుమార్, పటాన్‌చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ ఆత్మ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, ఎంపిపి సిద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటిసి కుమార్‌గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షురాలు నక్క మంజుల వెంకటేష్‌గౌడన, డీఏఓ నరసింహారావు, సంగారెడ్డి, పటాన్‌చెరువు ఏడిఏ సురేష్, సర్పంచ్ బేకు నీలమ్మ, చిమ్ముల నరసింహారెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్యాక్స్ ఛైర్మన్లు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగం, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు మండలంలోని బర్దీపూర్, పొట్టిపల్లి, ఎల్గోయి గ్రామాల్లోని రైతు వేదికలో ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగంలో జరుపుకున్న రైతు దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు పాల్గొని రైతులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన ఎడ్ల బండిని గ్రామంలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం నుంచి రైతు వేదిక వరకు ఎమ్మెల్మే మాణిక్‌రావు తోలి రైతు అవతారం ఎత్తారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని జన్మదిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ జగదీష్, మాఈజ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి విజయ్‌కుమార్, సర్పంచ్‌లు వరలక్ష్మి కృష్ణ, ఓం ప్రకాశ్ పాటిల్, రాందాస్, ఎంపిటిసి సభ్యులు రాజు, సంగీత గుండప్ప, ఏడిఏ బిక్షపతి, ఓ-ఆర్డినేటర్‌లు షాహిన్ బేగం, లక్ష్మణ్, రుక్షాన బేగం, గ్రామ అధ్యక్షులు రమేష్, సొసైటీ అధ్యక్షులు గౌసొద్దిన్, నాయకులు మిథు

వు, అనిత సుధాకర్, కవిత, ఉద్యాన వన శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ షాజులుద్దీన్, తహసీల్దార్ తారాసింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు, ఏఈఓ సంగమేశ్వర్, నాగేందర్‌రావు, గాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**హత్నూరలో..**

**హత్నూర జూన్ 3,ప్రభాతవార్త:**
రాష్ట్ర ఆవతరణ ధశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవరోజు శనివారం హత్నూర మండలంలోని హత్నూర, చింతల్‌చెరువు, కాసాల గ్రామాలలోని రైతువేధికలలో ఉత్సహభరిత వాతవరణంలో తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాక్రమంలో ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానికులు ఆధ్వర్యంలో జరిగాయి. మండల కేంద్రమైన హత్నూరలోని రైతు వేదిక ఆవరణలో జరిగిన కార్యాక్రమంలో రాష్ట్రలేబర్ వెల్ఫర్ బోర్డు చైర్మేన్ వి.దేవేందర్‌రెడ్డి, ఎంపిపి వి.నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు, మండల ప్రత్యేక అధికారి స్వప్న, ఎంపిడిఓ శారదాదేవి, తహసిల్దార్ పద్మావతి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుచ్చిరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి మండలంలో..**

**సంగారెడ్డి మున్సిపాలిటి జూన్ 3,ప్రభాతవార్త:**
రాష్ట్ర ఆవతరణ ధశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు శనివారం సంగారెడ్డి మండలంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని రైతు వేదిక మరియు కలబ్‌గూర్ గ్రామాలలోని రైతువేధికలలో ఉత్సహభరిత వాతవరణంలో తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యాక్రమంలో ఆయా క్లస్టర్ గ్రామాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, రైతులు, స్థానికులు పాల్గోన్నారు.. కలబ్‌గూర్‌లో జరిగిన వేడుకలలో జడ్పీటిసి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని రైతువేదికలో జరిగిన తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉమ్మడి మెదక్‌జిల్లా ఉపాధ్యాక్షులు పట్నం

రైతులు అందంగా ఎడ్డ బండిని ముస్తాబు చేసి గ్రామ సర్పంచ్ బళిరామ్ ఆధ్వర్యంలో ర్యాలీగా రైతు వేదిక వరకు చేరుకున్నారు.

**న్యాల్‌కల్‌లో..**

**న్యాల్‌కల్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం రైతు దినోత్సవ కార్యక్రమాన్ని పండగలా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు హద్నూర్, ముంగి, మామిడ్గి, రేజింతల్, చాల్కి, హుసేన్‌నగర్, హుసెళ్లి గ్రామాల్లోని రైతు వేదికల వరకు రైతు వేదిక క్లస్టర్ గ్రామాల నుంచి రైతులు, ప్రజాప్రతినిధులు డప్పు చప్పుళ్ల మధ్య టపాసులు కాలుస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీగా చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. పలు గ్రామాల్లో రైతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండంలోని ఆయా రైతు వేదికల్లో క్లస్టర్ పరిధిలోని రైతుల్లో ఉత్తములను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగిన వ్యవసాయం, ప్రత్యేక తెలంగాణలో కొనసాగుతున్న వ్యవసాయంపై జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న అభివర్ణించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అంజమ్మ, వైస్ ఎంపిపి గౌసొద్దిన్, మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌పిఓ రాఘవుఉ, తహసీల్దార్ మునీరోద్దిన్, వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య, ఏఈఓ ఈనా రాథోడ్, సాయిలు, షరీప్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శివశంకరయ్యస్వామి, రవికుమార్, మాతంశెట్టి వీరమణి రాజ్‌కుమార్, మల్లారెడ్డి, అనిత, మాజీ సర్పంచ్ రాజు పాటిల్, ఎంపిటిసి సభ్యులు విజయలక్ష్మి, జడ్పీటిసి బోడ స్వప్న భాస్కర్, నాయకులు మున్నూర్ రవీందర్, నర్సింహారెడ్డి, మచ్చేందర్, పడకంటి వెంకట్, అశోక్‌పాటిల్, యంఆర్ ప్రవీణ్ కుమార్, ప్రవీణ్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో రైతులకు పెద్ద పీట

**పాపన్నపేట, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమ కొరకు పెద్ద ఎత్తున అభివృద్ది కార్యక్రమాలు చేపడుతోందని మండల ప్రత్యేక అధికారి బీమయ్య, ఎంపిడిఓ జగదీశ్వర్ చారిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా క్లస్టర్ గ్రామాల్లో దశాబ్ది

నిధులను విడుదల చేసి అనేక సంక్షమ పథకాలు అమలు పర్చారన్నారు. రైతుకు అవసరమయ్యో రైతు బంధు మొదలుకొని అనేక సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. సమావేశంలో కాద్లూర్ గ్రామంలో నీటి సమస్య, మురికి కాల్వల సమస్యలతో గ్రామ సమస్యలు తీవ్రంగా ఉన్నయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రతి గ్రామానికి అభివృద్ధి కోసం 50 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొందరు సర్పంచ్‌లు పనులు చేయక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కాద్లూర్ గ్రామంలో 30 లక్షల రూపాయల నిధులు ఉన్న పనులు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాయక్, గ్రామ సర్పంచ్ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్, సలీం, శ్రీశైలం, మల్లేశం, యాదయ్య వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీ, పంచాయితీ కారదర్శి కీర్తిరెడ్డిలతో పాటు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సమావేశానికి గ్రామ సమస్యల సెగ

మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో సమస్యలు విలయతాండవం చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు గ్రామానికి వచ్చే రైతులు, కార్యకర్తల వాహనాలకు అడ్డుకున్నారు. గ్రామంలో నీటి, పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు వాపోయారు. మండల నాయకులు, పోలీసులు జోక్యం చేసుకోని గ్రామస్తులను సముదాయించి సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

## రైతులను రాజులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, జూన్3, ప్రభాతవార్త**

రైతులను రాజులుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ఆవిర్బావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించుకున్న నాటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా పథకాలు ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని లాభసాటి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు బందు ద్వార పెట్టుబడితో రైతులు సకాలంలో సాగు చేయడం ద్వార అతివృష్టి, అనావృష్టి లేకుండా చీడల నుండి పంటలను కాపాడుకోగలుగుతున్నారన్నారు. ఇక ఈ ప్రాంత రైంతాగానికి గత ప్రభుత్వాలు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వార ఒక టిఎంసి సామర్థ్యంతో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఒదిలేస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ దాని సామధ్యాన్ని 8 టిఎంసిలకు పెంచి పూర్తి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేశఆర్ కాళేశ్వరం ,మిడ్‌మానేరు ద్వార నీటిని గౌరవెల్లికి మల్లించి గౌరవెల్లి ప్రాజెక్తులో 365 రోజులు నీరు ఉండేలా నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వార మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ సస్యశ్యామల ంగా మారుతోందన్నారు. అనంతరం ఆదర్శ రైతులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డితో పాటు మండల వ్యవసాయశాఖ అధికారి నాగరాజు కౌన్సిలర్లు తదితరుతు పాల్గొన్నారు.

## ఘనంగా దశాబ్ది సంబరాలు

**చిన్నశంకరంపేట, జూన్ 3, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం మండల వ్యాప్తంగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చిన్నశంకరంపేట, గవ్వలపల్లి, మదూర్, సూరారం గ్రామాలలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన రైతు దినోత్సవం సభకు రైతులు, అధికారులు, నాయకులు అలంకరించిన ఎద్దుల బండ్లపై డప్పు సప్పుళ్లతో బారిగా తరలివెళ్లారు. భారస పాలనలో రైతుల కోసం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, రైతు బందు, రైతు భీమా పథకాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తహసీల్ధార్ మహేందర్‌గౌడ్, మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఏవో లక్ష్మి ప్రవీణ్, ఏఈవో శ్రీనివాస్, ఎంపివో గిరిధర్‌రెడ్డి, ఏపివో వెంకటసాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మదూర్ రైతు వేదికలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు పట్లోరి మాదవి

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు వేదికగా పటాన్‌చెరువు

**పటాన్‌చెరువు, మే 3, ప్రభాతవార్త:** క్రీడా రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, పటాన్‌చెరువును క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరువు మండలం పాటి గ్రామంలో జై భజరంగ్ బలి కబడ్డీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఓపెన్ టూ ఆల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం రాత్రి పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ క్రీడా రంగానికి పెద్దపీట చేయడంతో పాటు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్‌చెరువు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు ఐదు ఎకరాల సూచనలతో మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర, జాతీయ పోటీలకు మైత్రి మైదానం వేదికగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే క్రీడ రంగం పట్ల శ్రద్ధ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, అమీన్‌పూర్ జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, స్వామిగౌడ్, గ్రామ ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆర్టీసీ కార్మికుడి మృతి

**అక్కన్నపేట, జూన్3, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహించిన మాలోతు మోబీ అనే అతను శనివారం సాయంత్రం 2గంటల ప్రాంతంలో కుందనవానిపల్లి పంచాయితీ పరిధిలోని చౌటకుంటలో అతని వ్యవసాయపొలం వద్ద ఉరపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ వివేక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత మాసం వరకు హుస్నాబాద్ డిపోలో డ్రైవర్‌గా పనిచేసిన మాలోతు మోబీ అనే డ్రైవర్‌కు నలుగురు కూతుళ్లు ఉండగా అందులో ముగ్గరి వివాహాలకు చేసిన అప్పులు ఆరు లక్షల అప్పు కాగా అప్పుల బాద బరించలేక తన వ్యవసాయ పొలం వద్ద పశువుల పాక సమీపంలోని వేపచెట్టుకు ఉరిపోసుకుని మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి నలుగురి ఆడకూతుర్లలో ముగ్గురు కూతుర్లకు వివాహం జరగగా మరో కూతురు వివాహం చేయాల్సి ఉందని గ్రామస్థులు చెపుతున్నారు.

## కాద్లూర్ గ్రామ నీటి సమస్యపై సత్వర చర్యలు

**టేక్మాల్, జూన్ 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సంబంధీత అధికారులకు ఆదేశాలు జారిచేశారు. శినవారం సాయంత్రం గ్రామీణ మంచినీటి సరాఫరా విభాగం జిల్లా అధికారి కమలాకర్ గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి నల్ల కనెక్షణ్ ఉన్నప్పటికి గ్రామ మెంటెనెన్స్ లేక పోవడంతో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామానికి అదనంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించనున్నట్లు వారు చెప్పారు. వారం రోజుల్లోన సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు.